# కాంగ్రెస్ మాయమాటలు నమ్మితే గోస పడుతాం

**అభివృద్ధిని చూసి ఓటేయండి**

**ప్రజలకు ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ విజ్ఞప్తి**

**తిరుమలగిరి, తుంగతుర్తి మండలాల్లో ఎన్నికల ప్రచారం**

తిరుమలగిరి, నవంబర్ 21 : కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మితే మోసపోయి గొస పడుతామని బీఆర్‌ఎస్ తుంగతుర్తి నియోజక వర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. నియోజక వర్గంలో తాను చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు మరోమారు తనను ఆశీర్వదించాలని కోరారు. మంగళవారం మండలంలోని తాటిపాముల, ఈదులపర్రెతండా, నెల్లిబండతండాల్లో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు ఆయనకు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. గిరిజన మహిళలు సాంప్రదాయ నృత్యాలతో, కళాకారులు డప్పుచప్పుళ్లులతో, మహిళలు మంగళ హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో ఎమ్మెల్యే ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఈ నెల 30న బీఆర్‌ఎస్ కారు గుర్తుకు ఓటేసి మరోమారు తనను ఆశీర్వదిస్తే తుంగతుర్తిని అన్ని రంగాల్లో ఆదర్శ నియోజక వర్గంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. గత పాలకుల పాలనలో నియోజక వర్గం అన్ని రంగాల్లో వెనకకు నెట్టివేయబడిందన్నారు. తాను వచ్చిన తర్వాత ఊహించిన దాని కంటే ఎక్కువ అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఎన్నికలప్పుడు మాత్రమే కనిపించే కాంగ్రెస్ నాయకులకు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. గతంలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండే గ్రామాలు, ఆవాసాలకు నేడు బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీ కాల్వలు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడంతో నేడు తండాల రూపురేఖలు మారినట్లు తెలిపారు. మూడోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆసరా, దివ్యాంగుల పెన్షన్ రెట్టింపు అవుతుందని, గృహలక్ష్మి, బీసీ బంధుతో పాటు కేసీఆర్ బీమా లాంటి పథకాలు అమలవుతాయని తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. కేసీఆర్ మానస పుత్రిక కాళేశ్వరం నీళ్లతో నేడు తుంగతుర్తి పల్లెలు పచ్చని పంటలకు నిలయంగా మారినట్లు తెలిపారు. మరింత అభివృద్ధి కోసం మరోమారు కారు గుర్తుకు ఓటే వేసి తనను తెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, ఎంపీపీ స్నేహలత, మార్కెట్ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతి, సర్పంచ్ ఎర్ర శోభాశ్రీనివాస్, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

**రైతులకు 24 గంటల కరెంట్ ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే**

తుంగతుర్తి : దేశంలోనే రైతులకు 24 గంటలు కరెంట్ ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని బీఆర్‌ఎస్ తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మండలంలోని అన్నారం, సంఘెం, గుడితండా గ్రామ పంచాయతీల్లో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేసి తనను మరోమారు గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, రైతు బంధు, రైతు రుణ మాఫీ, రైతు బీమా, దళిత బంధు, గృహలక్ష్మి వంటి పథకాలు ప్రజల గుండెల్లో నిలిచిపోయినట్లు తెలిపారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి సీఎంగా కేసీఆర్, తుంగతుర్తి ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రానున్న రోజుల్లో నియోజక వర్గంలోని దళితులందరికీ దళిత బంధు వర్తింపజేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగేంధర్‌రావు, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, ఎంపీపీ గుండగాని కవితా రాములుగౌడ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, వైస్ ఎంపీపీ శ్రీశైలంయాదవ్, ఎంపీటీసీ వంటల కృష్ణ, మార్కెట్ మాజీ చైర్మన్ పులుసు యాదగిరి, దొంగరి శ్రీను, రామకృష్ణారెడ్డి, కుంచాల శ్రీనివాస్‌రెడ్డి, మట్టిపల్లి వెంకట్, దాసు, చెరుకు పరమేశ్, తడకమళ్ల రవికుమార్, సంఘెం సర్పంచ్ వేషమల్ల సుశీల, సృజన్‌కుమార్, మల్యాల రాములు, మాజీ సర్పంచ్ మల్లయ్య, జటంగి వెంకన్న పాల్గొన్నారు.



తుంగతుర్తి : అన్నారం ప్రచారంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ శ్రేణులు, ప్రజలు



తుంగతుర్తి : అన్నారం ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, పక్కన జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక

## సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి పాలన

- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్
- బీఆర్‌ఎస్‌లో చేరికలు

నూతనకల్, నవంబర్ 21 : ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే అభివృద్ధి పాలన సాధ్యమని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు తీరును చూసి ప్రజలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు చెప్పారు. మంగళవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో తాళ్లసింగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మరికంటి మహేశ్, బాశిపాక వెంకన్న, ఈదుల వెంకన్న, నాగయ్య, లింగయ్య, ప్రశాంత్, రాము, రమేశ్‌తో పాటు మరో 50 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, సర్పంచ్ చూడి లింగారెడ్డి, తాడూరి లింగయ్య, తాడూరి సైదులు, మరికంటి పరమేశ్, చిరంజీవి పాల్గొన్నారు.

తిరుమలగిరి : ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మండలంలోని మొండిచింతతండా గ్రామ పంచాయతీకి చెందిన కాంగ్రెస్ నాయకులు లావుడియా మహేశ్, ధరావత్ రవి, సైదమ్మ, బుజ్జి, పూల్‌సింగ్, గోపి, పింగ్య, కంద్య, సోమన్న, స్వామి, బీకోజీ, జింతాతో పాటు 50 మంది జలాల్‌పురం ప్రచారంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి పాల్గొన్నారు.



నూతనకల్ : గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

# ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- ఇంటింటికీ బీఆర్‌ఎస్ ప్రచారం

నూతనకల్, నవంబర్ 21 : ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ కారు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి కమల ప్రజలను కోరారు. మండల కేంద్రంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాల్లో ఎమ్మెల్యేగా గాదరి కిశోర్‌కుమార్ నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమాల్లో ఎంపీపీ భూరెడ్డి కళావతీసంజీవరెడ్డి, ఎంపీటీసీ గాడ్దుల నాగరాజు, నాయకులు బద్దం ప్రశాంత్‌రెడ్డి, అనంతుల వెంకన్న, మొగుళ్ల వెంకన్న, వీరమల్ల యాదగిరి, నకిరేకంటి వెంకన్న, బత్తిని లింగయ్య, సైదులు పాల్గొన్నారు.

**అభివృద్ధి చేసిన బీఆర్‌ఎస్‌కు అండగా నిలువాలి**

మోత్కూరు : తుంగతుర్తి నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన బీఆర్‌ఎస్ పార్టీకి ఎన్నికల్లో ప్రజలు అండగా నిలిచి కారు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మోత్కూరు మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య కోరారు. పట్టణంలోని పలు వీధుల్లో కార్యకర్తలతో కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఆరేగూడెంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, కూరెళ్ల కుమారస్వామి, లక్ష్మయ్య, కమల, కనకసేన, పోచం భిక్షపతి, ఎడ్ల శేఖర్ పాల్గొన్నారు.



ఆత్మకూర్.ఎస్ : ఏపూరు గ్రామంలో ప్రచారం చేస్తున్న మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తలమల్ల హసేన్



మోత్కూరులో ప్రచారం చేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటయ్య



మద్దిరాల : చిననెమిల గ్రామంలో ప్రచారం చేస్తున్న రైతు బంధు సమితి జిల్లా కో-ఆర్డినేటర్ ఎస్ఏ రజాక్



అడ్డగూడూరులో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# యాదగిరిగుట్టలో నిత్యపూజల కోలాహలం



స్వామి, అమ్మవార్ల నిత్య తిరుకల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, నవంబర్ 21 : యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో మంగళవారం నిత్య పూజల కోలాహలం నెలకొంది. కార్తీకమాస ఆరాధనలు అత్యంత వైభవంగా సాగాయి. సత్యనారాయణ స్వామి వ్రతాల్లో దంపతులు పాల్గొని వ్రతమాచరించారు. తెల్లవారుజాము నుంచే కార్తీకదీపారాధనల్లో పాల్గొని దీపాలు వెలిగించారు. రామలింగేశ్వరస్వామి ఆలయంలో శివుడికి విశేష పూజలు జరిపారు. స్వామివారికి నిజాభిషేకం, స్వామివారికి తులసి సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టారు. పాతగుట్ట ఆలయంలో ఆర్జిత పూజల వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి సుదర్శన నారసింహహోమం జరిపారు. ఆళ్వారులకు కొలుస్తూ హోమం జరిపారు. స్వామి, అమ్మవార్లను పట్టువస్త్రాలతో అలంకరించి గజవాహన సేవ నిర్వహించారు. నిత్య తిరుకల్యాణోత్సవం జరిపారు. సుమారు 10 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. స్వామివారి ఖజానాకు రూ. 17,29,912 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈఓ గీత తెలిపారు.